# వ్యాకరణాంశాలు - వర్ణమాల

1. అక్షరం అంటే?

జ. నాశనం లేనిది

2. అక్షరం అనే పదాన్ని విభజిస్తే?

జ. న + క్షరం

3. ఒక్కసారిగా ఉచ్ఛరించడానికి వీలైన ధ్వని?

జ. వర్గం

4. స్త్రీ అనే అక్షరంలో వర్ణాలు ?

జ. నాలుగు

5. ఒక్కసారిగా ఉచ్ఛరించుటకు వీలైన వర్ణ సముదాయం?

జ. అక్షరం

6. వర్ణం అంటే?

జ. అర్థభేదక సామర్థ్యం కలిగిన ధ్వని

7. అచ్చు కలిగి ఉన్న ధ్వనిని ఏమంటారు?

జ. అక్షరం

8. సంస్కృత వర్ణాల సంఖ్య?

జ. 50

9. ప్రాకృత వర్ణాలు?

జ. 40

10. అచ్చతెలుగు భాష వర్ణాలు?

జ. 36

11. ఆంధ్రభాషకు వర్ణాలు?

జ. 56

12. ఆంధ్రభాషని ఎన్ని విధాలుగా విభజించవచ్చు?

జ. 3

13. వర్ణమాలలోని అచ్చుల సంఖ్య?

జ. 16

14. అచ్చులకు ఉన్న పేర్లు ?

జ. స్వరాలు, ప్రాణాలు

15. వర్ణమాలలోని హల్లుల సంఖ్య?

జ. 37

16. హల్లులకు ఉన్న పేర్లు?

జ. వ్యంజనములు, ప్రాణులు

17. సున్న, అరసున్న, విసర్గలను ఏమంటారు?

జ. ఉభయాక్షరాలు

18. చ, జ అనే అక్షరములు ఏ భాషకు ప్రత్యేకమైనవి?

జ. అచ్చతెలుగు

19. శ, ష అనే అక్షరములు ఏ భాషలో మాత్రమే ఉన్నాయి?

జ. సంస్కృతం

20. అన్యసహాయం లేకుండా ఉచ్ఛరించగలిగేవి ?

జ. స్వరములు

21. ఎ ఏ ఒ ఓ అనే అక్షరాలను ఏమంటారు?

జ. వక్రములు

22. వక్రతమములు అంటే?

జ. ఐ, ఔ

23. రాజు, ఎలుక, తటాకం, శశి పదాల్లో అచ్చతెలుగు పదం?

జ. ఎలుక

SAKSHI

24. నోటిలో కదలిక లేని పై భాగాన్ని ఏమంటారు?

జ. స్థానం

25. నోటిలో కదలిక కలిగిన నాలుక భాగాన్ని ఏమంటారు?

జ. కరణం

26. కచటతపలు దేనికి ఉదాహరణ?

జ. పురుషములకు

27. ఆధునిక పరిభాషలో కచటతపలను ఏమంటారు?

జ. శ్వాసములు

28. ఆధునిక పరిభాషలో గజడదబలను ఏమంటారు?

జ. సరళములు

29. ఆధునిక పరిభాషలో గజడదబలను ఏమంటారు?

జ. నాదములు

30. పురుష, సరళములు కాక మిగిలిన హల్లులను ఏమంటారు?

జ. స్థిరములు

31. అనునాసికాక్షరములు?

జ. ఙ ఞ ణ న మ

32. య,ర,ల,వ అనే అక్షరములను ఏమంటారు?

జ. అంతస్థములు

33. శ్వాసను ఊదుతూ పలికే అక్షరాలను ఏమంటారు?

జ. ఊష్మములు

34. ఊష్మములు అంటే?

జ. శ, ష, స, హ,లు

35. అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ లతో కూడిన చ, జ లను ఏమంటారు?

జ. దంత్యములు

36. దంత్య చ,జ లకు చెందని పదం?

జ. జీడి

37. ఇ, ఈ, ఎ, ఏ లతో కూడిన చ, జలను ఏమంటారు?

జ. తాలవ్యములు

38. దంత్య చ,జలకు చెందిన పదం?

జ. చోటు

39. తాలవ్య చ,జలకు చెందిన పదాలు?

జ. చిలుక, చేను, జీడి...

40. ప ఫ బ భ మ లను ఏమంటారు?

జ. ఓష్ఠ్యాలు

41. కంఠ్యాలు అని వేటిని అంటారు?

జ. క ఖ గ ఘ ఙ

42. త థ ద ధ న లను ఏమంటారు?

జ. దంత్యాలు

43. జ, గ, డ, బ ల్లో మూర్ధన్యనాదాక్షరమేది?

జ. డ

44. ఘ, ఝ, ఢ, ధల్లో తాలవ్యనాదాత్మక మహాప్రాణాక్షరమేది?

జ. ఝ

45. ట ఠ డ ఢ ణ లను ఏమంటారు?

జ. మూర్ధన్యాలు

46. నాలుక కొన కఠిన తాలువు వైపు లేస్తే పుట్టే అచ్చులను ఏమంటారు?

జ. పూర్వాచ్చులు

47. వర్తుతితాచ్చులు ఏవి?

జ. ఉ ఊ ఒ ఓ ఋ ౠ

48. ఱ, ర, డ, ళ ల్లో మూర్ధన్య కంపితం?

జ. ఱ

49. శ, ష, హ, వల్లో శ్వాసాత్మక కంఠ్యాక్షరం?

జ. హ

50. ఫాదర్ అనే పదంలో ఫా అనేది?

జ. దంతోష్ఠ్యం

51. వర్గంలోని రెండు, నాలుగు అక్షరాలను ఏమంటారు?

జ. వర్గయుక్కులు, మహాప్రాణములు

52. తుది వర్ణానికి ముందున్న వర్ణాన్ని ఏమంటారు?

జ. ఉపధ

53. కావ్య అనే పదంలో ఉపధి?

జ. య్

54. క నుంచి మ వరకు ఉండే అక్షరాలను ఏమంటారు?

జ. స్పర్శములు

55. అల్ప ప్రాణాక్షరాలు?

జ. చ, జ

56. శ్వాసాక్షరాలు ?

జ. క, చ, త, ప, శ, ష

57. నాదాత్మకం కాని అక్షరం?

జ. స

58. యుక్కు అంటే అర్థం?

జ. జత

59. ధాతువు మూల రూపాన్ని ఏమంటారు?

జ. ప్రాతిపదిక

60. విభక్తిప్రత్యయం చేరిన శబ్దాన్ని ఏమంటారు?

జ. పదం